నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,28 ఏప్రిల్ 2024

రాక్షస పాలనకు స్వస్తి పలకండి

- ఎన్డీఏ కూటమిని గెలిపించండి - మహాలక్ష్మి

అనపర్తి, మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్రంలోనూ, అనపర్తి నియోజకవర్గంలోనూ రాక్షస పాలన కొనసాగుతుందని, రాక్షసుపాలకు స్వస్తిపలికి, రాష్ట్రంలో సుపరిపాలన అందించడంలో సుస్థిర అనుభవం కలిగిన నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయాలని, రాజమండ్రి పార్లమెంటు, అనపర్తి నియోజకవర్గాల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు అయిన దగ్గుపాటి పురందేశ్వరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లకు కమలం గుర్తుపై ఓటు వేసి వారిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎన్డీఏ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సతీమణి నల్లమిల్లి మహాలక్ష్మి అన్నారు. శనివారం అనపర్తి నియోజకవర్గ కేంద్ర ప్రాంతమైన అనపర్తి గ్రామంలో రెండో రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ సుపరిపాలన అందాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ మిత్ర పార్టీలు అధికారంలో ఉంటే అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని అన్నారు. ఇంటింటి ప్రచారంలో మహాలక్ష్మికి ప్రజల హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మీ ఇంటి పెద్ద కొడుకునై సేవలందిస్తా

- రాజమండ్రి సిటీ ఎమ్మెల్యేగా గెలిపించండి
- నగరంలో 24 గంటలూ మంచినీటి సరఫరాకు సమగ్ర ప్రణాళిక
- వివిధ వార్డులలో ఎంపీ భరత్ విస్తృత ప్రచారం

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రాజమండ్రి సిటీ ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపిస్తే..మీ ఇంటి పెద్ద కొడుకునై మీ వెన్నంటి ఉంటా, సేవలందిస్తానని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ మాటిచ్చారు. శనివారం నగరంలోని 36వ వార్డు సాయిబాబా గుడి వద్ద నుండి, 38వ వార్డు సీతంపేట గ్రంథాలయం వద్ద నుండి, 39వ వార్డు వీవీ గార్డెన్స్ కల్యాణ మండపం జంక్షన్ నుండి ఎంపీ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ వీధిలో..ఇంటింటికీ వెళ్ళి ఓటర్లను కలుసుకున్నారు. ప్రజల కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి లబ్ధిదారుల నుంచి సంతృప్తికరమైన సమాధానం రావడంతో.. ఇదే విధంగా సంక్షేమ పథకాలు కొనసాగాలంతటే మళ్ళా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. జగనన్న అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతాయని, మరే పార్టీ వచ్చినా ఈ సంక్షేమ పథకాలేవీ కొనసాగవు అన్నారు. గతంలో టీడీపీ చంద్రబాబు పాలన చూశారు. ఇప్పుడు జగనన్న సంక్షేమ పాలన చూశారు..ఈ ఇద్దరి పాలనలలో ఎవరి పాలన బాగుందని ప్రశ్నించారు. అందుకు జగనన్న పాలనే బాగుందని, సంక్షేమ పథకాలతో మా లాంటి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని, ఎప్పటికీ మా నాయకుడు జగనన్నకే అని ప్రజలు ఎంపీ భరత్ కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పేదల సంక్షేమం, ఉన్నతి కోసం చిత్తశుద్ధితో కృషి చేసింది జగనన్న మాత్రమేనని అన్నారు. దేశంలో ఎక్కడా ఇన్ని సంక్షేమ పథకాలు ఏ ప్రభుత్వం అందివ్వలేదని అన్నారు. జగనన్న నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాలకూ రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. జగనన్న పాలనను ఆదర్శంగా తీసుకుని మిగిలిన రాష్ట్రాలలో కూడా సంక్షేమ పథకాలు కొనసాగించేందుకు కసరత్తు చేస్తున్నాయంటే ఏ విధంగా ప్రభావితం అయ్యాయో వేరే చెప్పనవసరం లేదన్నారు. గడిచిన అయిదు సంవత్సరాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా రాష్ట్రానికి సేవలందించారని చెప్పారు. టీడీపీ చంద్రబాబు నాయుడు ఫార్టీ ఇయర్స్ ఎక్స్పీరియన్స్ అని గొప్పలు చెప్పుకోవడం తప్పిస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు. 2014లో ఇదే కూటమితో టీడీపీ అధికారంలోకి వచ్చి ఈ రాష్ట్రానికి కేంద్రంలోని ఎన్డీఏను ఒప్పించి ఏ ఒక్కటైనా మేలు చేశారా అని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా తీసుకు రాలేదని, పోలవరం ప్రాజెక్టుకు నిధులు తీసుకు రాలేదని..ఇలా అన్నిటిలోనూ చంద్రబాబు విఫలమయ్యారని విమర్శించారు. 2019 ఎన్నికల ముందు ఎన్డీఏతో విభేదించి బయటకు వచ్చి ప్రధాని మోదీకి వ్యతిరేకంగా ఢిల్లీలో 'ధర్మ పోరాటం' చేసిన చంద్రబాబుకు అధికారం పోయాక మళ్ళా ఇన్నాళ్ళకు ఏమి జ్ఞానోదయం కలిగిందని ప్రశ్నించారు. అయిదు సంవత్సరాల తరువాత ఇప్పుడు ఎన్నికల సమయంలో బీజేపీతో చెలిమి చేసేందుకు టీడీపీ ఎన్ని పాట్లు పడిందో ఈ రాష్ట్ర ప్రజలు చూశారన్నారు. చంద్రబాబు ఆరాటం, తపన కేవలం అధికారం కోసమేననే విషయాన్ని ప్రజలు గుర్తించారన్నారు. చంద్రబాబు మాటలు, ప్రజలకిచ్చే వాగ్దానాలూ అన్నీ బూటకమే అన్నారు. గతంలో ఇదే మాదిరిగా హామీలిచ్చి నెగ్గిన తర్వాత ప్రజలను కరివేపాకు మాదిరిగా తీసి అవతల పడేస్తారని విమర్శించారు. రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే చంద్రబాబు అండ్ కో నేతలు మనకి అవసరం లేదన్నారు. నీతీ నిజాయితీగా సంక్షేమ పాలన అందించే జగన్మోహన్ రెడ్డి మరో ముప్పై సంవత్సరాల పాటు ఈ రాష్ట్ర సీఎంగా సేవలందిస్తే దేశంలోనే అగ్ర రాష్ట్రంగా వెలుగొందుతుందని ఎంపీ భరత్ అన్నారు. ఎంపీగా రాజమండ్రి నగరాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేశానని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే నగర వాసులకు మంచి నీటి సమస్య లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. 24 గంటలలో ఎప్పుడు కుళాయి తిప్పినా నీరు సరఫరా అయ్యే విధంగా ప్రణాళిక రూపొందించానని, అది కచ్చితంగా అమలు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత రాజమండ్రిని అద్భుత నగరంగా తీర్చిదిద్దుతానని, విశ్వ నగరంగా చూడాలన్నదే తన లక్ష్యమని ఎంపీ భరత్ తెలిపారు. ప్రజల మధ్యనే, ప్రజలతోనే నిరంతరం ఉంటూ వారి కష్ట నష్టాలలో పెద్ద కొడుకుగా భాగస్వామిని అవుతానని ఎంపీ భరత్ హామీ ఇచ్చారు.

పాలమూరులో వైసిపి నేతలు ఎన్నికల ప్రచారం



అనపర్తి, మేజర్ న్యూస్ : మండలంలోని, పొలమూరు గ్రామంలో వైసిపి నేతలు మూడవరోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధికారం చేపట్టినప్పటి నుండి అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం ముందంజలో ఉందని, ప్రజలందరకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని అన్నారు. వైఎస్ఆర్సిపి అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్సిపి మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. ప్రజలకు సుపరిపాలన అందాలంటే వచ్చే ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా డా. గూడూరు శ్రీనివాస్, అసెంబ్లీ అభ్యర్థిగా సత్తి సూర్యనారాయణ రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు జడ్పిటిసి మాజీ ప్రతిపక్ష నాయకులు సత్తి రామారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ సత్తి సూరారెడ్డి, ఎంపీపీ అంసూరు సూర్యనారాయణ, ఎంపీటీసీ సత్తి కనకా రెడ్డి, సత్తి వెంకట రెడ్డి, నల్లమిల్లి దేవి రెడ్డి, మండ శ్రీ చంద్రారెడ్డి, సత్తి అమ్మిరెడ్డి(దొరబాబు), తమలంపూడి ఆదిరెడ్డి, కొవ్వూరు శేషారెడ్డి, పంచాయతీ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి నల్లమిల్లిని గెలిపించండి

- నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి
- ఈశ్వర్ రెడ్డి

అనపర్తి, మేజర్ న్యూస్ : రామన్న ఎన్నికల్లో అనపర్తి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని పిలిపించాలని పొలమూరు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు ద్వారంపూడి ఈశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని, పొలమూరు గ్రామంలో కూటమి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థిగా దగ్గుపాటి పురంధేశ్వరి, అసెంబ్లీ అభ్యర్థిగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని, నియోజవర్గ అభివృద్ధి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు వాసంశెట్టి నాగేశ్వరరావు, కాశీ విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

వెంగయమ్మపురం వైసీపీ నేత అన్నమయ్య జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపిలో చేరిక

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట మండలం వెంగయమ్మపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నమయ్య ఆ పార్టీకి రాజీనామా చేసి జగ్గంపేట నియోజకవర్గం కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు టిడిపి కండువాతో స్వాగతం పలికిన నెహ్రూ ఈ సందర్భంగా అన్నమయ్య మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వెంగయ్యమ్మపురం సర్పంచ్ గా పోటీ చేసి ఓడిపోయానని ఈ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలన నచ్చక ఈ నియోజకవర్గ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే జ్యోతుల నెహ్రూ లాంటి అనుభవశాలి ఎమ్మెల్యేగా గెలవాలని ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నానని త్వరలోనే మా అనుచరులు అందరు కూడా తెలుగుదేశం పార్టీలో జాయిన్ అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, వల్లెపు అన్నవరం, మాజీ ఎంపీటీసీ సభ్యులు అప్పన వీరబాబు, దశరథ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సంకల్పం గురుకులం

అన్నవరం, మేజర్ న్యూస్ : సంకల్పం సేవా సంస్థ ఆధ్వర్యంలో " సంకల్పం గురుకులం పేరున " వేసవి విడిది కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది. వేసవి సెలవులు కావడంతో ఈ నెల 27 , 28, 29 మూడు రోజుల పాటు విద్యార్థినీ విద్యార్థులు నేటి తరం పిల్లల్లో , ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు , మనోధైర్యం పెంచేందుకు , వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు , ఆట పాటలతో ఉత్సాహం నింపేందుకు మూడు రోజులు పాటు తిమ్మాపురం గ్రామంలో సంకల్పం సేవాలయం ప్రాంగణంలో సుమారు 55 మంది పిల్లలకు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నారు. సంకల్పం వ్యవస్థాపక సభ్యులు యడ్ల వర ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటితరం పిల్లలకు మొబైల్ ఫోన్ వాడకం , జంక్ ఫుడ్ తినడం వలన కలిగే అనర్థాలు , మానసిక ఒత్తిడిని ఏవిధంగా ఎదుర్కోవాలి , ప్రతీరోజు మెడిటేషన్ ఏ విధంగా చేయాలి అనే విషయాలపై మొదటిరోజు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కార్యవర్గ సభ్యులు , విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మందేశ్వర స్వామి ఆలయంలో భక్తులు తైలాభిషేకాలు

కొత్తపేట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర(శనేశ్వర)స్వామి వారి దేవస్థానంలో శనివారం సందర్భంగా తెల్లవారుజాము నుండి స్వామి వారికి ప్రాతఃకాల అర్చన నిర్వహించి, అనంతరం భక్తులచే తైలాభిషేకాలు, సర్వ దర్శనములు జరిపించారు. తైలాభిషేకం టికెట్ల ద్వారా రూ.97,751అలాగే అన్న ప్రసాదం విరాళాలుగా రూ.30,770 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారిణి కె.విజయలక్ష్మి తెలియజేశారు.

మహేంద్రవాడలో నల్లమిల్లి ఎన్నికల ప్రచారం

అనపర్తి, మేజర్ న్యూస్ : అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శనివారం మండలంలోని మహేంద్రవాడ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి మే 13న జరగబో ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటు ముద్రలను కమలం గుర్తుపై వేసి అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏ పరిస్థితులలో ఈ విధంగా పోటీ చేయవలసి వస్తుందో మీరందరూ గమనించాలని, ప్రజలందరకు సు పరిపాలన అందాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని, అందుకు మీరందరూ తమ అమూల్యమైన ఓటుతోనే విజయాన్ని చేకూర్చాలని అన్నారు. ఈ కార్యక్రమం అనపర్తి మండల ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, మహేంద్రవాడ గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామంలో టిడిపి నుండి బిజెపిలోకి చేరిన సత్తి శ్రీనివాస్ రెడ్డిని బిజెపి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు.

నాపై చేస్తున్న దుష్ప్రచారం అవాస్తవం

- అభ్యర్థి సోదరుడు పృథ్వీ ఆవేదన

అమలాపురం/ముమ్మిడివరం, మేజర్ న్యూస్ : తన సోదరుడు దాట్ల సుబ్బరాజుకు ఉన్న మంచితనంతో వస్తున్న ఆదరణ ఓర్వలేక కొందరు ఆయనపై ఆరోపణలు చేస్తే ఎలాగూ ఎవ్వరూ నమ్మరు గనుక ఆయన సోదరుడనైన తనపై పలు ఆరోపణలు చేస్తున్నారని ముమ్మిడివరం ఉమ్మడి అభ్యర్థి సోదరుడు దాట్ల పృథ్వీరాజు అన్నారు. సోదరుని ఏకపక్ష ధోరణి వల్ల కార్యకర్తలు దూరమవుతున్నారని దినపత్రికలో వచ్చిన వార్తలు అవాస్తవమన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో కూటమిలో ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలతో తనకు ఎంతో మంచి అనుబంధం ఉందని, వారంతా తన సోదరుని గెలుపు కోసం విశేష కృషిచేస్తున్నారని వారందికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ముమ్మిడివరం నియోజకవర్గంలో వైసీపీకు ఎలాగూ ఓటమి తప్పదని తెలిసి ఎమ్మెల్యే అభ్యర్థి సుబ్బరాజుపై ఎటువంటి ఆరోపణలు చేసినా ప్రజలెవ్వరూ నమ్మరని తెలిసి తనపై బురద చల్లుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తను పార్టీ క్యాడర్‌తో ఎంత సన్నిహితంగా ఉంటానో అందరికీ తెలుసని, ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా సుబ్బరాజు గెలుపు ఖాయమన్నారు.

సంక్షేమ ప్రదాత జగనన్న పాలనను మరోసారి తెచ్చుకుందాం

- మంత్రి చెల్లుబోయిన వేణు
- 26వ డివిజన్లో జోరుగా ఇంటింటికి ప్రచారం

రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : సంక్షేమ ప్రదాత జగనన్న పాలనను మరోసారి తెచ్చుకుందామని మంత్రి, వైఎస్సార్సీపీ రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లబోయిన శ్రీనివాస్ వేణు గోపాల కృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక 26 వ డివిజన్లోని మాజీ కార్పొరేటర్ మెరపల శ్యామలరావు,రాజమౌళి ఆధ్వర్యంలో ఇన్నీసుపేట, స్టేడియం రోడ్డు,సాయికృష్ణ థియేటర్ తదితర ప్రాంతాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరించి జగన్ ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పాలను, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం మంత్రి వేణు మాట్లాడుతూ సచివాలయం కేంద్రంగా అభివృద్ధి సంక్షేమాన్ని అమలు చేసి ఇంటికే సంక్షేమాన్ని అందించిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. 31 లక్షల ఇళ్ల మంజూరు చేసి దేశంలోనే చరిత్ర సృష్టించిన రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రానికి పేరు తీసుకొచ్చారన్నారు. విద్య, వైద్యానికి పెద్దపీట వేసారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సచివాలయ వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చింది విజన్ ఉన్న మన జగనన్న మాత్రమేనని... జగనన్న పాలనతో మన కుటుంబాల్లో మంచి మార్పు వచ్చిందన్నారు. ఆ మార్పు కొనసాగేందుకు మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపు. ఇంట్లో ఫ్యాన్ ఉండాలి.. సింక్లో గ్లాస్ ఉండాలి.. ఇంటి బయట సైకిల్ ఉండాలి... జనం గుండెల్లో జగన్ ఉండాలి.. అంటూ ఉత్సాహపరిచారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలన్న, ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు చేరాలన్న ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించినవలసిందిగా కోరారు. నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాలతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారన్నారు. కుల మత వర్గ బేధాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా నేరుగా ఇంటికే సంక్షేమ లబ్ధి అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ కు మాత్రమే దక్కుతుందన్నారు. కూటమి పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న చంద్రబాబు కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చెయ్యని అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సాధ్యమైందన్నారు. గడిచిన ఐదేళ్లలో మీ ఇంటి బిడ్డగా జగనన్న ప్రతి ఒక్కరికి సంక్షేమా అందించారు.. మరోసారి జగనన్నను ఆశీర్వదించండి.. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలుపించి జగన్ను ముఖ్యమంత్రి చేయాలని మంత్రి చెల్లుబోయిన వేణు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మింది నాగేంద్ర,బట్లంకిప్రకాష్,అంగాడ సత్స ప్రియ,పేంట శివ,చీకురుమిల్లి చిన్నా,,డాక్టర్ పద్మలత,కోల్లి దీపు, డాక్టర్ బాబ్జీ,చాప రాజా,ఓదూరి రామకృష్ణ, దమ్ము ప్రసాద్,కాశం సుస్మిత,కొండపల్లి పట్టియ్య,వంశీ,బిల్డర్ చిన్నా, దుంపా చంద్రారెడ్డి,బాషా,దారపురెడ్డి రామకృష్ణ,కేబుల్ శ్రీను,పడమటి కామరాజు,నాగమణి,బూర కనకలింగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సమయంలో వచ్చే వలస నాయకులను నమ్మి మోసపోవద్దు

- గిడుగు రుద్రరాజుతో కలిసి ఎన్నికల ప్రచారంలో బాలేపల్లి మురళీధర్

రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : ఇంటింటికి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా లికాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం రూరల్ అభ్యర్థి బాలేపల్లి మురళీధర్‌లి శనివారం ఉదయం ఆ పార్టీ రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు తో కలిసి స్థానిక బొమ్మూరు దోసాలమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాన వీధులలోని ఇంటింటికి తిరిగి స్థానిక ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ పథకాలను వివరించి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ ఈ దేశంలో బిజెపి మరలా అధికారం చేపడితే ముస్లిం, క్రిస్టియన్, ఇతర మైనార్టీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. ఇప్పటికే బిజెపి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత విద్వేష పూరిత నిర్ణయాల వల్ల అనేక రాష్ట్రాలలో శాంతిభద్రతలు అదుపుతప్పి ప్రాణ ఆస్తి నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశ సమగ్రతను కాపాడగలమన్నారు. రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వచ్చే వలస నాయకులను నమ్మి మోసపోవద్దని స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన కలిగి స్థానికంగా సుదీర్ఘ కాలం అందుబాటులో ఉండే తనను హస్తం గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. రూరల్ నియోజకవర్గంలో ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు, పెద్ద ఎత్తున పరిశ్రమలను స్థాపనకు కృషి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు అరిగెల అరుణ కుమారి, రాజమండ్రి సిటీ, గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థులు బోడ వెంకట్, మార్టిన్ లూథర్, కె.టి. రామారావు, మండల అధ్యక్షులు రాజు, బండారు వెంకన్న, విజయలక్ష్మి, సత్యనారాయణ, చింతాడ వెంకటేశ్వరరావు మరియు అధిక సంఖ్యలో ఇండియా కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఉనకరమిల్లి న్యాయవాది సింగంశెట్టి సూర్యనారాయణను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం ఉనకరమల్లి గ్రామ వాస్తవ్యులు ప్రముఖ న్యాయవాది సింగంశెట్టి వీర వెంకట సూర్యనారాయణ తల్లి సింగంశెట్టి సౌభాగ్య లక్ష్మి ఏప్రిల్ 22వ తేదీ సోమవారం స్వర్గస్తులైన సంగతి తెలుసుకున్న నిడదవోలు మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు ఏప్రిల్ 27వ తేదీ శనివారం ఉనకరమిల్లి గ్రామంలో ప్రముఖ న్యాయవాది సింగంశెట్టి వీర వెంకట సూర్యనారాయణ ఇంటికి వెళ్లి వారి తల్లి సింగంశెట్టి సౌభాగ్య లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం న్యాయవాది సింగంశెట్టి వీర వెంకట సూర్యనారాయణ భార్య ఉనకరమిల్లి గ్రామ మాజీ సర్పంచ్ సింగంశెట్టి ఉమారాణి ని ఓదార్చారు. ఈ కుటుంబంతో తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందని తనను సొంత మనిషిలా ఆదరించిన ఆదరిస్తున్న కుటుంబం ఇది అన్నారు తరువాత సౌభాగ్య లక్ష్మి గారి పెద్ద కుమారుడు సింగంశెట్టి రామకృష్ణ సత్యనారాయణ ను మనుమడు ఇండియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ గా పని చేయుచున్న సింగంశెట్టి మణి గోపాల్ ను ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న సౌభాగ్య లక్ష్మి మృతి తీరని లోటని వారి కుటుంబ సభ్యులు అందరూ ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉనకరమిల్లి గ్రామ నాయకులు తిరుమలశెట్టి భాస్కరరావు తిరుమలశెట్టి బాబి రాచపోతు వాసు రాగం హేమ సుందర వెంకటనారాయణ వీరిశెట్టి చిన్ని మల్లుల ప్రసాద్ పోలిరెడ్డి చిరంజీవి పాలా నాగరాజు బండారు రాము కొమ్మిన వెంకటేశ్వరరావు బూరుగుపల్లి అచ్యుత రామారావు తదితరులు పాల్గొన్నారు.

భక్తజన సంద్రం వాడపల్లి దివ్యక్షేత్రం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి దివ్య క్షేత్రం శని వారం భక్తజన సంద్రంగా మారింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడి తో రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు

అమలాపురం/ముమ్మిడివరం, మేజర్ న్యూస్ : కాట్రేనికోన మండలం మొల్లేటిమొగ గ్రామం నుండి టిడిపి రాష్ట్రకార్యదర్శి నాగిడి నాగేశ్వరావు ఆధ్వర్యంలో సుమారు 15 మంది వైసీపీ కార్య కర్తలు ఆ పార్టీనీ వీడి శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. మురమళ్ళలోని టిడిపి క్యాంప్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని వారు అన్నారు. పార్టీలో చేరిన వారిలో వైదాడి అప్పలనర్సింగ్,కామరాజు, కాయరాజు, గంగాద్రి, సింహాద్రి,కాలడి నాగరాజు, సంగాని అగ్గిరాజు, మసేను, ధర్మారావు, తిరుమానీ సత్తిబాబు, మల్లాడి గంగాద్రి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాండురంగారావు, సంగాని వెంకటేశ్వర్లు, బొంబాయి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి, రౌడీయిజం నుండి కాకినాడ సిటీను కాపాడుకుందాం

– 44వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో కొండబాబు

కాకినాడ, మేజర్ న్యూస్ : గంజాయి, రౌడీయిజం నుండి మన కాకినాడను కాపాడుకొని రాబోయే తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వంలో కాకినాడ స్మార్ట్ సిటీకి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చి మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వనమాడి కొండబాబు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం కొండబాబు స్థానిక 44 వ డివిజన్ శారదా దేవి ఆలయం పరిసర ప్రాంతాల్లో పర్యటించి సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను స్థానిక ప్రజలకు వివరిస్తూ ఓటును అభ్యర్థించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో తన అక్రమ సంపాదన కోసం కాకినాడ నగర అభివృద్ధి ఎమ్మెల్యే ద్వారంపూడి భ్రష్టు పట్టించాడని, గంజాయికి రౌడీయిజానికి, భూ కబ్జాలకు, దోపిడీదారులకు కాకినాడను అడ్డాగా మార్చి విచ్చలవిడిగా దౌర్జన్యాలు చేస్తున్నాడని, వైసిపి పాలనలో కాకినాడ నగర ప్రజలకు ఒరిగిందేమీ లేదని, దాచుకో దోచుకో నినాదంతో ద్వారంపూడి కాకినాడ నగరంలో అరాచక పాలన కొనసాగించాడని, కాకినాడ నగర ప్రజలు పన్నుల రూపంలో కార్పొరేషన్ కు చెల్లించిన కష్టార్జితాన్ని అనాలోచితి నిర్ణయాలతో దుర్వినియోగం చేసి కార్పొరేషన్

స్మార్ట్ సిటీ నిధులను దోచుకొని కాకినాడ నగరపాలక సంస్థను దివాలా తీసే పరిస్థితికి ద్వారంపూడి తీసుకు వచ్చాడని, ప్రతీ పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టాలని ఆలోచనతో గత తెలుగుదేశం ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తే వాటిని కూడా మూసి వేయించారని, తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానీ అన్న క్యాంటీన్లు తెరిపించి ప్రతి పేదవాడికి కడుపు నింపడం జరుగుతుందని, కాకినాడ నగరంలో చలామణి అవుతున్న రౌడీయిజాన్ని గంజాయిని రూపుమాపి కాకినాడ సిటీకి పూర్వ వైభవ స్మార్ట్ సిటీని తీసుకురావడం జరుగుతుందని, కాకినాడ నగర అభివృద్ధి రాబోయే



తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, సంగిశెట్టి అశోక్, డివిజన్ నాయకులు బొల్లోజు ఉమామహేశ్వరరావు, కలిదిండి సురేష్, జనసేన నాయకులు ఇమ్మిడిశెట్టి వెంకటరమణ, తోట కుమార్, బిరదా ప్రభావతి, ఇమ్మిడిశెట్టి రవణమ్మ, ముల్లేటి భగవాన్, రాయుడు నాగేశ్వరరావు, అగ్రహారపు సతీష్, కాళ్ల సత్తిబాబు, బల్లంకి రాజ్ కుమార్, రాయుడు సుధాకర్, అంకం నాయుడు, పల్లా లక్ష్మి, మరియు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన అబ్జర్వర్

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సాధారణ ఎన్నికల అబ్జర్వర్ ప్రదీప్ కుమార్ పరిశీలించారు. వాడపల్లి వెంకటేశ్వరస్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రాపురం మండపేట కొత్తపేట నియోజకవర్గములకు సాధారణ ఎన్నికల అబ్జర్వర్గా వ్యవహరిస్తున్న ఐఏఎస్ అధికారి ప్రదీప్ కుమార్ శనివారం కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని ఆత్రేయపురం, ర్యాలీ, మెర్లపాలెం గ్రామాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ సమయంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తహశీల్దార్ వెంకటరామయ్య, ఎస్సై శ్రీనివాసులకు తగు సూచనలు చేశారు. అనంతరం ఆత్రేయపురం పోలింగ్ స్టేషన్, మోడల్ పోలింగ్ స్టేషన్ను సందర్శించారు.

ఉష్ణోగ్రతలు పెరుగుతున్న వేళ చలివేంద్రం ఏర్పాటు

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : ఉష్ణోగ్రతలు పెరుగుతున్న వేళ ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ ఆధ్వర్యంలో సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీబాబు సూచనల మేరకు రేఖపల్లి, పి.హెచ్.సి. ఎదురుగా ప్రజల దాహార్తి తీర్చుటకై రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర వ్యవసాయక మరియు సాంఘిక అభివృద్ధి సంస్థ (ఏ.ఎస్.డి.ఎస్), రేఖపల్లి వారిచే చలివేంద్రం ను ఏర్పాటు చేయుట జరిగినది. సంస్థ సబ్యులు తెలియజేశారు. శనివారం ఈ సంవత్సరం అధిక ఉష్ణోగ్రతలు న మోదు కావడం ప్రజల దాహార్తిని దృష్టిలో పెట్టుకొని అందరికీ అందుబాటులో చలివేంద్రంను ఉండవల్లిగాంధీబాబు, సూచనలతో ఏర్పాటు చేయుట జరిగినది. చల్లటి మజ్జిగ, మరియు త్రాగునీ టిని,ఈచలివేంద్రం నందు అందజేయుట జరుగుతుందని, అధిక ఉష్ణోగ్రతలు కారణంగా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరంఅయితేనే తప్ప బయటకు రావద్దని సంస్థ వ్యవస్థాపక అధినేత గాంధిబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇం దులో సంస్థ కోఆర్డినేటర్ టి ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం,పి మీన,సంస్థ సిబ్బంది. ఎం రవి, పూజిత, జ్యోతి, సౌజన్య, ప్రసాద్ పాల్గొన్నారు.

కౌంటింగ్ సెంటర్‌ల వద్ద పటిష్ట భద్రత

– ఆర్ వో జే.వెంకటరావు ఆదేశం

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే.వెంకటరావు శనివారం ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని, కౌంటింగ్ సెంటర్‌ను సందర్శించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఆయా కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాల్సిన పటిష్ట భద్రతపై ఎన్నికల అధికారులు, నగరపాలక సంస్థ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. తొలుత జేఎన్టీయూకే లోని సివిల్ బ్లాక్ ను సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన కాకినాడ సిటీ నియోజకవర్గ కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సూచనలు ఇచ్చారు. అనంతరం మెక్లారిన్ గ్రౌండ్స్ ఆవరణలోని ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కూడా సందర్శించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఆయా కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బందికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. కల్పించాల్సిన భద్రతపై సూచనలు ఇచ్చారు. ఆయన వెంట నగరపాలక సంస్థ ఎస్ఈ పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఏఈ రమేష్ బాబు, ఎన్నికల అధికారులు ఉన్నారు.

ఈవీఎంలు, వివి ప్యాడ్ల వినియోగంపై శిక్షణ

– ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్

రంపచోడవరం, మేజర్ న్యూస్ : త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలు, వివి ప్యాడ్ల వినియోగించడం పై ఎన్నికల అధికారులు, ఎన్నికల సిబ్బందికి అర్థమయ్యే రీతిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని 53 రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యస్. ప్రశాంత్ కుమార్ తెలిపారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం సమావేశం హాలులో శనివారం సెక్టార్ అధికారులకు, రూట్ అధికారులకు ఈవీఎంలు, వివి ప్యాడ్ లు వినియోగించే విషయంపై శిక్షణ కార్యక్రమాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 399 పోలింగ్ కేంద్రాలకు 59 మంది సెక్టార్ అధికారులను, 73 మంది రూట్ అధికారులను నియమించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఈవీఎంలు, వివి ప్యాడ్లపై పూర్తిస్థాయిలో శిక్షణ పొంది పూర్తిస్థాయిలో అవగాహనతో ఉండాలని సెక్టార్ అధికారులు, రూట్ అధికారులకు రిటర్నింగ్ అధికారి తెలియజేయడం జరిగింది. వివి ప్యాడ్ లు, ఈవీఎంలపై 60 రకాల చెక్ లిస్టులు ఉంటాయని ఈ చెక్ లిస్ట్‌లపై పూర్తి అవగాహన చేసుకోవాలని ఆయన అన్నారు. ఈవీఎంలు, వివి ప్యాడ్లపై ఎన్నికల సిబ్బంది అందరికీ పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణలో ఎవరికైనా డౌట్స్ ఉంటే వెంటనే తెలియజేయాలని ఆయన అన్నారు. రిసెప్షన్ సెంటర్ రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఈ రిసెప్షన్ సెంటర్లో ఈవీఎంలు, వివి ప్యాడ్లు తీసుకొని పోలింగ్ కేంద్రాలకు వెళ్లి, తీసుకొచ్చే వరకు పూర్తి బాధ్యత సంబంధిత అధికారులదేనని ఆయన అన్నారు. రిసెప్షన్ సెంటర్ నుండి ఎన్నికల సామాగ్రి తీసుకున్న వెంటనే పోలింగ్ కేంద్రాలకు తొందరగా వెళితే అంత తొందరగా తర్వాత రోజు ఎన్నికలకు సిద్ధంగా ఉండవచ్చని ఆయన అన్నారు. పిడియంయస్ యాప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతీ పోలింగ్ కేంద్రానికి సంబంధించిన అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు పోలింగ్ శాతాన్ని యాప్‌లో పొందుపరచాలన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో మార్క్ పోల్‌పై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఈవీఎంలు, వివి ప్యాడ్లపై పూర్తిస్థాయిలో ఎవరికైనా అర్థం కాని పక్షంలో వెంటనే శిక్షణ అధికారులకు అడిగి తెలుసుకోవాలని రిటర్నింగ్ అధికారి అన్నారు. అనంతరం ఈవీఎంలు, వివి ప్యాడ్లు ఏ విధంగా ఉపయోగించాలో రిటర్నింగ్ అధికారి సెక్టార్ అధికారులకు, రూట్ అధికారులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు నజీముల్లా, సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దార్లు రామకృష్ణ, సుబ్బారావు, సెక్టర్ అధికారులు, రూట్ అధికారులు పాల్గొన్నారు.

సామర్లకోట స్టేషన్ అభివృద్ధి పనులు పరిశీలించిన రైల్వే డి ఆర్ ఎం

– భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట రైల్వే స్టేషన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను రైల్వే డి ఆర్ ఎం నరేంద్ర ఏ పాటిల్ శనివారం సాయంత్రం పరిశీలించారు. సాయంత్రం డిఆర్ఎం సతీ సమేతంగా సామర్లకోట రైల్వే స్టేషన్ కు చేరుకొని జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించి స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. స్టేషన్ కు విచ్చేసిన సందర్భంగా డి ఆర్ ఎం దంపతులకు స్టేషన్ సూపరింటెండెంటెంట్ రమేష్ పుష్పగుచ్చాన్ని అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు పంచారామ క్షేత్రం అయిన స్థానిక భీమేశ్వర ఆలయానికి చేరుకొని భీమేశ్వరుని, బాలా త్రిపుర సుందరి అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా డి ఆర్ ఎం దంపతులకు ఆలయ అధికారి బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ పండితులు ఆలయ నంది మండపంలో ఆశీర్వచన పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో డి ఆర్ ఎం దంపతుల వెంట రైల్వే స్టేషన్ సూపరిండెంటెంట్ రమేష్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటికీ జనసేన - తెలుగుదేశం - బీజేపీ పార్టీల త్రిశూల వ్యూహం

– అడుగడుగునా జననీరాజనాలతో జోరుగా సాగుతున్న ప్రచార కార్యక్రమాలు

రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : రాజానగరం రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు చేరువచేస్తూ రాజానగరం నియోజకవర్గంలో లిసీతానగరం మండలం చిన్నకొండెపూడి గ్రామంలోలి ఉదయం నుండి ఉధృతంగా సాగుతున్న ఎన్నికల ప్రచారం మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రతీ ఇంటికీ తిరుగుతూ...ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.... ప్రజా పరిపాలన తీసుకురావడానికి... మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన – తెలుగుదేశం –బిజెపి పార్టీలు బలపరచిన మన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణలి ని అఖండ మెజారిటీతో గెలిపించండి అని అభ్యర్థించిన లిరాజానగరం నియోజకవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి , నా సేన కోసం నా వంతు కమిటీ మెంబెర్ బత్తుల వెంకటలక్ష్మి ఈ కార్యక్రమంలో జనసేన– తెలుగుదేశం – బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కంటి చికిత్సకు చేయూత

– నేత్రాలను రక్షించుకోండి

– ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీబాబు

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : నేత్రాలను రక్షించుకోండి, జీవితాలను శుభమయం చేసుకొండని ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీబాబు కోరారు. శనివారం ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ ఆధ్వర్యంలో చింతూరు, ఐ.టి.డి.ఏ. పరుధిలో వరరామ చంద్రాపురం మండల కేంద్రంలోని ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ ఆవరణలో కంటి పరీక్షలు నిర్వహించారని ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీబాబు, స్పష్టంచేశారు. ఈ సందర్భంగా రేఖపల్లి, పి.హెచ్.సి .వైద్యులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రజలకు,ఏ కష్టం,వచ్చినా ఏ అవసరాలు ఉన్నా, ఆర్థికంగా ఆదుకోవడంలో ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ అధినేత ముందుంటారని ఆయన అన్నారు. శనివారం 156 మందికి కంటి ఆపరేషన్ల నిమిత్తం రవాణా, తదితర ఖర్చులు ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. కంటి చికిత్సకు అవసరమైన కిట్స్ రేఖపల్లి,పి.హెచ్.సి.ద్వారా అందించామని ఆయన వివరించారు. ఆపరేషన్ల తరువాత కంటి డ్రాప్స్ కూడా అందజేయటం హర్షణీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ టి.ఎస్.ఎస్.శుబ్రహ్మణ్యం,ఎన్ రవి,పూజిత,సౌజన్య,జోతి, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్

పెద్దాపురం,మేజర్న్యూస్ : పెద్దాపురం నియోజకవర్గంలోని ఎన్నికల ఏర్పాట్లు అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హెచ్.ఎస్.భావన ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికలకు సంబంధించిన ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, వి.వి.టి., వి.ఎస్.టి. బృందాల కోసం ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్వో జె.సీతారామారావు ఇప్పటివరకు పూర్తి అయిన ఎన్నికల ఏర్పాట్లు గురించి అసిస్టెంట్ కలెక్టర్‌కు వివరించారు. ట్రైనీ కలెక్టర్ ఎఫ్.ఎస్.టి. టీమ్స్ ఇప్పటివరకు ఎంత నగదును సీజ్ చేశారు, రోజూ ఎఫ్.ఎస్.టి. టీమ్స్ ఎంత దూరం వరకు వెళుతున్నారు, వి.ఎస్.టి. టీమ్స్ ఎంత టైమ్ వీడియోగ్రాఫ్ రికార్డ్ చేస్తున్నారు. ఎస్.ఎస్.టి. టీమ్స్ చెక్‌పోస్ట్ యొక్క వివరాలు, వి.వి.టి. టీమ్స్ వివరాలు ఆర్వోను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డ్ రూమ్‌ను పరిశీలించారు. ఆమె వెంట ఆర్డీఓ కార్యాలయ ఏఓ సుబ్రహ్మణ్యం, తదితరులు ఉన్నారు.

అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఫైర్ ఎన్‌వోసి తప్పనిసరి

– జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జె. నరసింహా నాయక్

కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర స్థాయి అధికారుల ఆదేశానుసారం జిల్లాలో గల ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో ఫైర్ (ఎన్‌వోసి) ఆసుపత్రులకు ఉండాలని లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జె.నరసింహా నాయక్ తెలియజేశారు. ఫైర్ ఎన్‌వోసిలో ఉండవలసినవి జాతీయ బిల్డింగ్ కోడ్ ఆధారముగా సెప్టి సర్టిఫికేట్ ఉండాలని, హెయిర్ యాక్టివ్ మరియు ఫాసిప్ ఫైర్ ప్రొటాక్షన్ సిస్టమ్ ఉండాలని. రెగ్యులర్ మెయిస్ టెనెన్స్ మరియు టెస్టింగ్ ఆఫ్ ఫైర్ సేఫ్టి పరికరాలు ఉండాలన్నారు. ఆసుపత్రులలో పనిచేస్తున్న డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది ఫైర్ సెఫ్టి పై అవగాహన కల్పించాలని, అప్పుడప్పుడు మాఫ్ ఫైల్ డ్రిల్స్ జరుపుతూ ఉండాలని సూచించారు. ఇస్ పుట్, ఔట్ పుట్ ఎలక్ట్రికల్ లోడ్ బెలాక్స్ ఉండాలని. మల్టీ ఫ్లగ్స్ ఎక్కువ ఉండరాదని, కావున ప్రతీ ఆసుపత్రులలో పైన ఉదాహరించిన సెఫ్టె మెథడ్స్ అన్నీ అమలు చేస్తూ నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఉన్న యెడల ఆసుపత్రి నడుపుటకు వీలు అవుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరు ఫైర్ ఎన్‌వోసి కలిగి ఉంటేనే ఆసుపత్రి రిజిస్టేషన్ కు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అనుమతి ఇస్తుందని తెలియజేశారు. ఇనోదయ, న్యూరోస్టార్, లైఫ్ లైన్ మరియు అపోలో ఆసుపత్రులలో గత మూడు రోజులుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు, డా. కె.రత్న కుమార్, డి.ఐ.ఓ, విజయ లక్ష్మి, గణాంకాధికారి, సిహెచ్. ఎస్.వి. ప్రసాద రాజు, డెమో మరియు గిరి గణేశ్, డిప్యూటీ గణాంకాధికారి, ఈ ఆసుపత్రుల్లో తనిఖిలు నిర్వహించి పై అధికారులకు నివేదిక సమర్పిస్తామని తెలియజేశారు.

శృంగార వల్లభ స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,43,130/–, అన్నదాన విరాళాల ద్వారా రూ.48,110/–లు, కేశఖండన ద్వారా రూ.12,960/–, తులాభారం ద్వారా రూ.300/–, శ్రీ స్వామి వార్కి కానుక ద్వారా రూ.8,000/– వెరశి రూ.3,12,500/–లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న నేపథ్యంలో దేవస్థానం తరపున క్యూలైన్‌లో దర్శనానికి వచ్చే భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మద్యం నిషేధం అని రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్మోహన్ రెడ్డి ఏమొఖం పెట్టుకొని ఓటు అడుగుతారు

– నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : గత ఎన్నికల్లో మద్యం పూర్తిగా అరికడతానని హామీ ఇచ్చి గాలికి వదిలేసిన జగన్మోహన్ రెడ్డి ఏ మొఖం పెట్టుకొని ప్రజల్లోకి వచ్చి ఓటు అడుగుతారని రంపచోడవరం ఎన్డీఏ కూటమి అభ్యర్థి మిరియాల శిరీష దేవి విమర్శించారు. శనివారం రాజవొమ్మంగిలో ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో సమావేశం అయ్యారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అబా స్ పాలు, అప్పుల పాలు చేసి సర్వనాశనం చేయడం జరిగిందని యువతకు జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయక ఉద్యోగ అవకాశాలు లేని పరిస్థితి, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి, ఇసుక రేటు ఆకాశాన్ని అంటిభవన నిర్మాణ కార్మికులకు పనులు లేక ఆర్థిక ఇబ్బందులుకు గురిచేసి, ఆర్టీసీ చార్జీలు ఐదేళ్లలో పదిసార్లు పెంచి నిరుపేదలను ఆర్థిక ఇబ్బందులకు నెట్టేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని ప్రజలంతా కష్టాలు పాలు అవ్వడం రాష్ట్ర ప్రజలకు తెలుసని ప్రజలంతా ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురుచూస్తున్నారని మే 13న జరిగే ఎన్నికల పోలింగ్లో జగన్ మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యం అమ్మి కోట్లాది రూపాయలు గడించి కొన్ని కోట్ల అక్క చెల్లెమ్మల జీవితంతో జగన్మోహన్ రెడ్డి ఆడుకున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

జగన్మోహన్ రెడ్డి అరాచకాలు ఒక పుస్తకం తయారుచేసి విడుదల చేయడం జరుగుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల్లో కోడి కత్తి డ్రామాతో అధికారంలోకి వచ్చారని, ఇప్పుడు గులకరాయి డ్రామాతో అధికారంలోకి రావడానికి చూస్తున్నారని, బాబాయ్ ని గొ డ్డలతో చంపి ఆ నేరం చంద్రబాబు నాయుడు మీద పెట్టే ప్రయత్నం చేశారని ఇప్పటికైనా ప్రజల తెలుసుకుని పరిపాలన మీదఎంతో అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడును సీఎం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి శిరీష దేవికి సైకిల్ గుర్తు, ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీతకు కమలం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను శిరీష దేవిఅభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బాబు రమేష్, గొల్లపూడి పెద్దిరాజు, ముప్పన కేశవ్, గణజాల తాతారావుమోహన్ కుమార్, సావిత్రి, పెద్దిరెడ్డి సత్తిబాబు, గంగాధర్, బొద్ధి రెడ్డి త్రిమూర్తులు, బిజెపి, టిడిపి, జనసేన,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేనకు మద్దతుగా వరుణ్ తేజ్ ప్రచారం

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలు పట్టణ శివారు తాటిపర్తి రోడ్డు అపర్ణాదేవి ఆర్చి వద్దనుండి ప్రముఖ సినీ నటుడు కొణిదల వర్ణితేజ్ రోడ్ షో నిర్వహించారు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు తాటిపర్తి అపర్ణాదేవిని దర్శించుకున్న సినీ నటుడు వరుణ్ తేజ్ గొల్లప్రోలు మండలంలో వన్నెపూడి, కొడవలి, చందుర్తి మీదగా చేబ్రోలు, దుర్గాడ, ఏ.విజయనగరం, ఏకే, ఏపీ మల్లవరాలు రోడ్డు షో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు వరుణ్ తేజ్ వెంట పిఠాపురం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే కుమారుడు గిరీష్ వర్మ, జనసేన పార్టీ నాయకులు జ్యోతుల శ్రీనివాసు, పిల్లా శివశంకర్, గొల్లప్రోలు బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు పిట్టా మధు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వరుణ్ తేజ్ రోడ్డు షోకు గ్రామాలలో జనసైనికులు, పార్టీ అభిమానులు వరుణ్ తేజ్ కు బ్రహ్మరథం పట్టారు.

పవన్‌ను కలసిన డా.సూర్యారావు

కరప, మేజర్ న్యూస్ : కరప మండలం వేలంగి గ్రామానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ బొండా సూర్యరావు శనివారం కాకినాడ రూరల్ విచ్చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కలిశారు. ఇటీవల డాక్టర్ సూర్యారావు వైసీపీ పార్టీకి చెందినవారిని జనసేన కూటమి అభ్యర్థి పంతం నానాజీ సమక్షంలో పార్టీలో చేర్చారు. ఈ నేపథ్యంలో అభ్యర్థి నానాజీ, టిడిపి కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి బాబిలతో కలిసి డాక్టర్ సూర్యరావు తూరంగి హెలిపాడ్ వద్ద పవన్ కళ్యాణ్ ను కలిసి పుష్పగుచ్చం, మెమెంటో అంద చేశారు. ఆయన చేస్తున్న కృషిని పవన్ అభినందించారు.

వైసిపి చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దు

- క్రైస్తవులు, ముస్లిమ్, మైనారిటీలకు అపోహలొద్దు
- భారతదేశ లౌకిక విధానం నా లక్ష్యం
- నల్లమిల్లి

అనపర్తి, మేజర్ న్యూస్ : నా అభ్యర్థిత్వం ఖరారు కాకూడదని అధికార వైసిపి పార్టీ చేసిన కుట్రలు ప్రజలందరూ గ్రహించారని, వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని, క్రైస్తవులు, ముస్లిం, మైనార్టీలకు అపోహవ వద్దని అనపర్తి ఎన్డీఏ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నన్ను అభ్యర్థిత్వం నుండి తప్పించడానికి వైసిపి చేసిన కుట్రలు ఫలించలేదని, కూటమి తరపున బలమైన అభ్యర్థిని నిలపాలని కూటమి పెద్దలు చంద్రబాబు , పవన్ కళ్యాణ్, పురంధేశ్వరి మరియు బిజెపి కేంద్రపెద్దలు పునరాలోచించి నన్ను బిజెపి అభ్యర్థిగా బరిలో దించారని, నేను బిజెపి తరపున పోటీలో ఉండటంతో వైయస్సార్ సిపి నేతలు మైనారిటీ సోదరులను నాకు దూరం చేయాలనే కుట్రతో రకరకాల దుష్ప్రచారాలకు తెరతీసిందని అన్నారు. టిడిపి ఆవిర్భావం తర్వాత 82-89 మధ్యకాలంలోను తర్వాత 1994-2004 మధ్యకాలంలోను తిరిగి 2014 లోను బిజెపితో పొత్తు పెట్టుకునే ఎన్నికలకు వెళ్లడం జరిగిందని, బిజెపితో టిడిపి కలసి వెళ్ళిన ఏ సందర్భంలోనూ ఆంధ్రప్రదేశ్ లో మైనారిటీలపై దాడులు జరిగిన పరిస్థితులు లేవని, ముస్లిం సోదరులు ఇబ్బందులకు గురికాలేదని అన్నారు. 2019-24 వైసిపి హయాంలో దళితులపై గానీ మైనారిటీలపై గానీ ఎన్నిసార్లు దాడులు జరిగాయో గమనించాల్సి అవసరం ఉందని అన్నారు.గత 42 సంవత్సరాలుగా మా కుటుంబం కులాలకు, మతాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసమే కృషి చేయడం జరిగిందని, నా హయాంలో అనేక చర్చిలను అభివృద్ధి చేయడం జరిగిందని అనపర్తిలో జి బి ఆర్ కాలేజ్ కి ఎదురుగా ఉన్న చర్చికి స్థల వివాదం ఉంటే నేను నెల రోజుల వ్యవధిలోనే ఆ వివాదాన్ని పరిష్కరించి స్థలం అప్పగిస్తే అక్కడ బ్రహ్మాండమైన చర్చి నిర్మాణం జరిగిందని అన్నారు.

దుప్పలపూడిలో చర్చి నిర్మాణానికి నిధులు తీసుకురావడం జరిగిందని అన్నారు. అలాగే నియోజకవర్గంలో 13 మసీదులు ఉంటే ఇమామ్ లకు మౌజాన్ లకు జీతాలు ఇచ్చే పరిస్థితి తీసుకొచ్చామని అనపర్తిలో నల్లకాలువ దగ్గర మసీదు నిర్మాణం,ఆ మసీదుకి ఆదాయం కోసం షాపుల నిర్మాణం కోసం 15 లక్షల నిధులు ఇవ్వడం జరిగిందని అన్నారు.కుతుకులూరులో చిరకాలంగా సమస్యగా ఉన్న స్మశానవాటిక సమస్యని పరిష్కరించడం జరిగిందని

అనపర్తిలో కబేళాకు రూ 5 లక్షలు ఇచ్చాం. పందలపాకలో కూడా ఇస్తే ప్రభుత్వం మారిన తర్వాత రద్దు చేసారని అన్నారు. భారత దేశ లౌకిక విధానానికి నేను ఎల్లవేళలా కట్టుబడి ఉంటానని అన్నారు. నేను ప్రత్యేక పరిస్థితులలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు, కూటమి పెద్దల సలహాలు సూచనల మేరకు నేను బిజెపి తరపున పోటీ చేస్తున్నానని, ఇక్కడ మూడు పార్టీలు కలిసే ఉన్నాయని, కనుక వైసిపి చేస్తున్న దుష్ప్రచారాలను ఎవరూ నమ్మాల్సిన పనిలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి మేనిఫెస్టో కాపీలను పంచుతూ ఓట్లు అభ్యర్థించిన కందుల దుర్గేష్ తనయుడు డా. కృష్ణతేజ

పెరవలి,మేజర్న్యూస్ :నిడదవోలు నియోజకవర్గం,పెరవలి మండలం,పిట్టల వేమవరం గ్రామంలో ఏప్రిల్ 27వ తేదీ శనివారం జనసేన తెలుగుదేశం భారతీయ జనతా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ తనయుడు డా.కందుల కృష్ణ తేజ ఇంటి ంటా మేనిఫెస్టో పంపిణీ కార్యక్రమంలో పాల్గొని కమలం గుర్తుపై ఓటు వేసి రాజమండ్రి పార్లమెంటరీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి ని అలాగే గాజు గ్లాస్ గుర్తు పై ఓటేసి జనసేన తెలుగుదేశం భారతీయ జనతా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ ని అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ తేజ వెంట తెలుగు దేశం జనసేన బిజెపి నాయకులుకార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

నిడదవోలు నియోజకవర్గంలో జనసేన గెలిపే మన లక్ష్యంగా కృషి చేయాలి

- జనసేన నిడదవోలు సమన్వయకర్త భోగవల్లి ప్రసాద్

పెరవలి, మేజర్ న్యూస్ : దుర్మార్గమైన వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని గద్దిదించాలని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మనమందరం తోడ్పడాలని జనసేన నిడదవోలు సమన్వయకర్త భోగవల్లి ప్రసాద్ అన్నారు. ఏప్రిల్ 27వ తేదీ శనివారం మేజర్ న్యూస్‌తో ఆయన మాట్లాడుతూ జనసేన విజయానికి కృషి చేస్తున్న తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలకు అభిమానులకి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారుఎన్నికల సమయం దగ్గరికి వస్తున్న తరుణంలో మన మూడు పార్టీల కార్యకర్తలు అందరూ మరింత విస్తృతంగా గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి ఉమ్మడి మేనిఫెస్టోని ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. జనసేన తెలుగుదేశం బిజెపి ఉమ్మడి అభ్యర్థి కందుల దుర్గేష్ విజయానికి కృషిచేయాలనీ, కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ డబుల్ ఇంజన్ సర్కారు వచ్చేటట్టు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలని తద్వారా నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి మనకు మనమే బాటలు వేసుకోవాలని ఆయన కోరారు.

ఆత్రేయపురంలో ఇంటింటా టిడిపి ప్రచారం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఐక్య కూటమి అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాల గురించి శనివారం మండల పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ఆధ్వర్యంలో ఆత్రేయపురంలో మహిళలు ఇంటింటా ప్రచారం చేశారు. కొత్తపేట నియోజకవర్గంలో బండారు సత్యానందరావు, అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో గంటి హరీష్ మాధుర్ కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాల గురించి వివరించారు. సామాజిక పెన్షన్లు ప్రతినెల 4 వేల రూపాయలు ఇంటింటికి అందించడం, 50 ఏళ్లు దాటిన బీసీ మహిళలకు ప్రతినెల 4వేలు పెన్షన్ పథకం గృహిణులకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం పథకంతో చదువుకునే విద్యార్థులకు ఏడాదికి ఒక్కొక్కరికి 15వేలు ఆర్థిక సాయం, ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు ఏడాదికి 15,000 ఆర్థిక సాయం, అరుహులైన పేదలందరికీ రెండు సెంట్లు ఇండ్ల స్థలం, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20వేలు ఆర్థిక సాయం, నిరుద్యోగులకు ప్రతినెలా 3వేలు నిరుద్యోగ భృతి, 20 లక్షలు ఉపాధి ఉద్యోగాలు కల్పించడం, ఇంటింటికి మంచినీరు పథకం తదితర పథకాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి బండారు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియ కీలక దశకు చేరుకున్నాం

- ఓటింగ్ తేదీ ముందు 72 గంటలు అత్యంత జాగ్రత్త వ్యవహరించాలి
- నిఘా వ్యవస్థ ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ఎన్నికల పరిశీలకుల బాల సుబ్రహ్మణ్యమ్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు 2024 కు కీలక ఘట్టం చేరుకున్న దృష్ట్యా ఎన్నికల యంత్రాంగం విధి నిర్వహణలో మరింత ఖచ్చితత్వం, నిబద్ధత కలిగి ఉండాలని, ఓటర్లను ప్రభావితం చేసే వాటిపై నిఘా పెట్టాలని రాజమండ్రీ పార్లమెంటు నియోజక వర్గ సాధారణ పరిశీలకులు కే. బాలసుబ్రమణ్యం స్పష్టం చేశారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఉదయం ఎన్నికల సాధారణ , వ్యయ, పోలీసు పరిశీలకులు జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత ఆధ్వర్యంలో ఎన్నికల అధికారులతో విస్తృత స్థాయిలో సమావేశం నిర్వహించారు. తొలుత కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రక్రియ లో భాగంగా జిల్లాలో చేపట్టిన ప్రణాళిక వివిధ బృందాలు నిర్వహిస్తున్న విధులు పై సమగ్ర సమాచారం అందచేశారు. జిల్లాలో 7 నియోజక వర్గాల పరిధిలో 1577 పొలింగ్ కేంద్రాల, 1623149 మంది ఓటర్లు ఉన్నారని, వాటిలో 19,754 దివ్యంగా ఓటర్లు, 8, 294 మంది 85 ప్లస్ ఓటర్లు ఉన్నారన్నారు. జిల్లాలో 1577 పిఎస్ లలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఆర్వో, ఏ ఆర్వో లు తనిఖీలు చేశారన్నారు. జిల్లాలో 21 మోడల్, రెండు యూత్, ఏడు మహిళా, రెండు దివ్యంగా ఓటర్లు కోసం ప్రత్యేక పొలింగ్ కేంద్రాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 23 ఎమ్ సి సి బృందాలను నియమించామని ఎంసిసి ఉల్లంఘన కింద ప్రభుత్వ ఆస్తుల పై 41 వేలు, ప్రవేటు ఆస్తులపై 4836 సంభందించి తొలగించడం జరిగిందన్నారు. సి విజిల్ యాప్ 600 కాల్స్ వచ్చాయని 457 పరిష్కారం చేశామని, 128 కేవలం సమాచార సంబంధ మైనవి అని పేర్కొన్నారు. సువిధా ద్వారా 968 అనుమతులలో 820 జారీ చెయ్యగా 116 తిరస్కరించడం జరిగిందని, 32 పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. అనంతరం రిటర్నింగ్ అధికారులు, ఆయా విభాగాల నోడల్ అధికారులు సమగ్ర సమాచారాన్ని అందచేశారు.

అనంతరం సాధారణ ఎన్నికల పరిశీలకులు కే. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఎన్నికలను పారదర్శకంగా, ఎటువంటి హింసాత్మక ఘటనలకు తావు లేకుండా చూడాలన్నారు. ఓటింగ్ శాతం పెరిగేలా ఓటర్లు పెద్ద ఎత్తున పొలింగ్ కేంద్రాల కి వచ్చేలా స్వీప్ కార్యకలాపాలను చేపట్టాలన్నారు. పొలింగ్ రోజున ఆరు గంటలకు లైన్ లో నిలబడిన చివరి వ్యక్తి నుంచి స్లిప్ ఇచ్చి, వారందరూ ఓటు హక్కు వినియోగించడం కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఓటర్ స్లిప్స్ జారీ బి ఎల్ వో లు వ్యక్తిగతంగా ఓటర్లకు అందచేయాలని, ఆర్వో లు బీ ఎల్ వో ల పనితీరును పర్యవేక్షణా చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియ చేపడుతున్న కార్యకలాపాలు ముందస్తుగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం అందచెయ్యలన్నారు. నామినేషన్ ప్రక్రియ పూర్తి అయిన దృష్ట్యా, ఏప్రియల్ 30 న పోటిలో నిలిచే అభ్యర్థులతో సమావేశం నిర్వహించాలన్నారు.

కూటమి అభ్యర్థులకు ఓటెయ్యండి, రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి

- నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిమిరియాల శిరీష దేవి

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రంపచోడవరంనియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థులు కు ఓటేసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని రంపచోడవరం నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి అన్నారు. శనివారం రాజవొమ్మంగి లో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శిరీష దేవి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అయిన టిడిపి, జనసేన, బిజెపికూటమి రాష్ట్రంలో అధికారంలోకి రాబోతుందని టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాబోతున్నారని తద్వారా రాష్ట్రంలో ఆర్థిక పురోగతి, ప్రతి ఒక్కరికి స్వేచ్ఛగా జీవించే హక్కు కలిగి ఉండబోతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇల్లు కట్టుకునే లా రెండు సెంట్లు భూమి ఇవ్వడం జరుగుతుందని కూటమి అధికారంలోకి రాగానే వృద్ధులకు పెన్షన్ ప్రతినెల 4000 ఇవ్వడం జరుగుతుందని, నిరుద్యోగులకుభృతి, ప్రతి ఆడబిడ్డ కు ఆర్థిక సహాయం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మే 13న జరిగే ఎన్నికల పోలింగ్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని సరైన వ్యక్తిని ఎన్నుకొని ఓటేయాలి అని ఆమె అభ్యర్థించారు. గత ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మిని గెలిపించడం జరిగిందని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆమె స్వతంత్రంగా నిర్ణయం తీసుకో లేకపోయిందని ఆమె వెనుక ఒక వ్యక్తి ఉండి నడిపించడం జరుగుతుందని ఆయన రాసిన స్క్రిప్ట్ ఆమె చదువుతు ఉందన్నారు. ఈ నియోజకవర్గ అభివృద్ధి ఏం జరిగిందో మీ అందరికీ తెలుసు అని, నేను ఈ మండలానికి చెందిన ఆడబిడ్డ నని చదువుకొని ఉన్నానని నన్ను గెలిపిస్తేఎవరి ప్రమేయం లేకుండా స్వయంగా నిర్ణయం తీసుకుని ఈ మండలమే కాక నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నాకు ఒక అవకాశం ఇచ్చి ఒకటి సైకిల్ గుర్తు, రెండవది కమలం గుర్తుకు ఓటేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాబు రమేష్,నియోజకవర్గం అబ్జర్వర్ చెల్లుబొయిన శ్రీనివాస్, గొల్లపూడి పెద్దీరాజు, ముప్పన కేశవ్,సావిత్రి, గణజాల తాతారావు, కేబుల్ మూర్తి,బిజెపి మహిళా మూర్చ వైస్ ప్రెసిడెంట్ రోహిణి, స్వప్న కుమారి, కారం సురేష్ బాబు నియోజకవర్గానికి చెందిననాయకులు కార్యకర్తలు, మహిళలు ఉన్నారు.

పవన్ వారాహి యాత్రకు విశేష స్పందన

- రౌడీ రాజ్యాన్ని తరిమికొడదాం... రామరాజ్యాన్ని నెలకొల్పుదాం - జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : శుక్రవారం రాత్రి రామచంద్రపురం మండలం ద్రాక్షారం గ్రామం బోస్ బొమ్మ సెంటర్లో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రోడ్ షో నిర్వహించారు. ప్రజలు తెలిసో తెలియకో ఒక్క ఛాన్స్ అన్నందుకు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అప్పులుపాలు చేసాడని, మద్యం, ఇసుక వ్యాపారాలతో వారి పార్టీ కార్యకర్తలు, నాయకులు సొమ్ములు చేసుకుని బాగుపడ్డారని, ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. రైతు రుణమాఫీ అన్నాడే గాని ఇచ్చిన దాఖలాలు లేవని, డ్వాక్రా రుణమాఫీ తో డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు టోకరా కొట్టాడని ఆయన మండిపడ్డారు. నిత్యవసర ధరలు, కరెంట్ చార్జీలు పెంచి ప్రజల సొమ్మును దోచుకుంటూ ప్రజలకు సహాయం చేస్తున్నామని డొల్ల కబుర్లు చెబుతున్న ఈ ముఖ్యమంత్రిని గద్దె దించాలని దానికి సమయం ఆసన్నమైందని ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ఎన్డీఏ కూటమికి ఓటేసి రాక్షస పాలనను తరిమికొట్టాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వాసంశెట్టి సుభాష్ ను, అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జిఎం మాధుర్ ను, అదేవిధంగా మండపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేగుళ్ళ జోగేశ్వరరావుకు మీ ఓటును వేసి గెలిపించవలసిందిగా ఆయన ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రేవు శ్రీను, చిక్కాల దొరబాబు, పోలిశెట్టి చంద్రశేఖర్, అక్కల రెస్పాంత్ రోయ్, సుజల జై కృష్ణ రంగారావు, చింతపల్లి అర్జున్, అధిక సంఖ్యలో జనసేన, తెలుగుదేశం, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన 'ఇస్పార్క్-2024' టెక్నికల్ సింపోజియం

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగం ఆధ్వర్యంలో ఈసిఈ సెమినార్ హాలు నందు రెండు రోజుల పాటు జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న 'ఇస్పార్క్-2024' టెక్నికల్ సింపోజియం శనివారం సాయంత్రంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవ అతిథిగా వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. యు.వి.రత్నకుమారి విచ్చేశారు. ఈసిఈ విభాగాధిపతి డా.బి.లీలా కుమారి కన్వీనర్‌గాను, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్‌గా డా.కె.ఝాన్సీరాణి వ్యవహరించారు.యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ వినూత్న కార్యక్ర మాలకు, నూతన ఆలోచనలకు ఇటువంటి కార్యక్రమాలు మంచి వేదికగా నిలుస్తాయన్నారు. విద్యార్థులు ఇటువంటి జాతీయస్థాయి సింపోజియంలలో పాల్గొని మేధావులతో మేథోమథనం చేసి జ్ఞానసముపార్జన చేసినట్లయితే ఉన్నతస్థాయికి ఎదగవచ్చునన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.యువి. రత్నకుమారి మాట్లాడుతూ సానుకూల దృక్పథంతో విద్యార్థులు ముందుకు సాగి తమ కలలను సాకారం చేసుకోవాలని కోరారు. టెక్నికల్ సింపోజియంలు నూతన ఆధునిక విషయ పరిజ్ఞానం పెంపొందించేలా రూపకల్పన చేయాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం టెక్నికల్ సింపోజియంలో భాగంగా సర్క్యూటిక్స్, క్విజ్, పేపర్ ప్రజంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, హాకథాన్‌లపై నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, స్టూడెంట్ కో-ఆర్డినేటర్లు ఎస్.నరేష్, బి.అభిషేక్ రాజ్, ఆర్.అభిలేష్ కిరణ్, సాయి చరణ్, పి.వి.కావేరీ, జి.అశ్రిత మంధార, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యాళ్ల దొరబాబు ఆధ్వర్యంలో ప్రచారం

అమలాపురం పార్లమెంట్ మరియు అసెంబ్లీ అభ్యర్థులు అల్లవరం మండలం కొమరగిరి పట్టణంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ యాళ్ల దొరబాబు ఆధ్వర్యంలో ప్రచారం శనివారం నిర్వహించారు. గంటి హరీష్ మాధుర్ అమలాపురం పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థి, అయితాబత్తుల ఆనందరావు అమలాపురం అసెంబ్లీ ఎన్‌డిఎ అభ్యర్థి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి. మెట్ల రమణబాబు కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించి గడపగడపకు ప్రజలను కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లవరం మండల టిడిపి అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబురాజు, వందలాది మంది టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

కాకినాడ గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరము

కాకినాడ, మేజర్ న్యూస్ : తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ కుళాయి చెరువు పార్క్ లో గల గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో ఈ నెల 29వ తేదీ నుండి జూన్ 7వ తేదీ వరకు పాఠశాల విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరము నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి కాకినాడ నగరంలో గల విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉపయోగించుకుని విజ్ఞానవంతులు కావాలని, పుస్తక పఠనం పట్ల ఆవశ్యకత పెంచుకోవాలని లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు కోరారు.

సంకల్పం సేవా సంస్థ ఆధ్వర్యంలో "సంకల్పం గురుకులం"

అన్నవరం, మేజర్ న్యూస్ : సంకల్పం సేవా సంస్థ ఆధ్వర్యంలో "సంకల్పం గురుకులం" పేరున వేసవి విడిది కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది. వేసవి సెలవులు కావడంతో ఈ నెల 27,28,29 తేదీలలో మూడు రోజుల పాటు విద్యార్థినీ విద్యార్థులు నేటి తరం పిల్లల్లో, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు, మనోధైర్యం పెంచేందుకు, వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు, ఆట పాటలతో ఉత్సాహం నింపేందుకు తిమ్మాపురం గ్రామంలో సంకల్పం సేవాలయం ప్రాంగణంలో సుమారు 55 మంది పిల్లలకు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నారు. సంకల్పం వ్యవస్థాపక సభ్యులు యడ్ల వర ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటితరం పిల్లలకు మొబైల్ ఫోన్ వాడకం, జంక్ ఫుడ్ తినడం వలన కలిగే అనర్థాలు, మానసిక ఒత్తిడిని ఏవిధంగా ఎదుర్కోవాలి, ప్రతీరోజు మెడిటేషన్ ఏ విధంగా చేయాలి అనే విషయాలపై మొదటిరోజు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఐదేళ్ళలో వైకాపా చేసిన అభివృద్ధి శూన్యం

– కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యరిగా జంగా గౌతమ్

అమలాపురం, మేజర్ న్యూస్ : కల్లబొల్లి కబుర్లు చెప్పి ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైకాపా..ఈ గడిచిన ఐదేళ్ళ కాలంలో రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గా జంగా గౌతమ్ మండిపడ్డారు. శనివారం స్థానిక సామ్రాట్ హోటల్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపీ అధినేత జగన్ గాని, ఎన్‌డిఏ కూటమి ఆంధ్ర ప్రదేశ్‌కు తీవ్ర నష్టం కలుగ జేస్తాయని, అధికార పార్టీ, టిడిపి మోడీకి తొత్తుగా ఉన్నాయని విమర్శించారు. ఐదేళ్లలో వైసిపీ చేసిన అభివృద్ధి లేదని, దళితుల అభివృద్ధి, స్వావలంబన లేదని, జగన్ గెలుపుకి దళితుల ఓట్లు కావాలన్నారు.

పది ఏళ్ళు పాటు ప్రత్యేక హోదా అమలుకు కాంగ్రెస్ కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గా జంగా గౌతమ్ తెలిపారు.

వేసవినోదంలో 'గణితంలో గమ్మత్తులు'

కాకినాడ, మేజర్ న్యూస్ : పాఠశాల విద్యాశాఖ మరియు విబివిఆర్ ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్.ఎస్.ఎన్ చారిటీసు ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వేసవినోదం రెండో రోజు కార్యక్రమం గణితంలో గమ్మత్తులు అనే విషయం పైన నిర్వహించారు.ప్రముఖ గణితావధాని, గణిత ఉపాధ్యాయుడు పి.రవిశంకర్ పిల్లల్లో గణితం పట్ల ఉన్న భయాన్ని గణిత ఆటలు, పాటలు, ఫజిల్స్, సులభగణిత విధానాల బోధనతో పోగొట్టారు. నూతన పాఠ్య పుస్తకాల గణిత సిలబస్ ఆధారంగా 10వ తరగతి విద్యార్థులకు గణిత భావాలను సమస్య సాధనను గణిత సూత్రాలు నిర్మాణాలను ఎలా సులభంగా నేర్చుకోవాలో వివరించారు. నాలుగో తరగతి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు పప్పెట్రీ పై పిల్లి గోవిందరాజులు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులకు వివిధ జంతువుల పప్పెట్లలను తయారు చేయించారు. పప్పెట్లలతో బోధన చేయు విధానం వివరించారు. పదవ తరగతి విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకం ఆధారంగా ప్రణాళికను, విషయములను, సులభంగా పటాలు గీయటాన్ని జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వి.ఎస్.వి.రమణ మూర్తి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.ఎస్సుబ్రహ్మణ్యం,వేసవివినోదం కన్వీనర్ కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బోధనలో వినూత్న పద్ధతులను అవలంభించాల్సిన ఆవశ్యకత ఉంది

– రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత

– ముగిసిన (GEE4GT)–2024 ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఈనెల 22వ తేదీ నుండి 27వ తేదీ వరకు జెఎన్‌టియుకె ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ (ఎఫ్‌డిసి) మరియు యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) సివిల్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో అధ్యాపకులకు నిర్వహిస్తున్న "హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఆన్ గూగుల్ ఎర్త్ ఇంజిన్ ఫర్ జియోస్పేషియల్ టెక్నాలజీ (+జుజు4+ఱ)–2024" ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) శనివారంతో ముగిసింది. యుసిఇకె సివిల్ ఇంజనీరింగ్ సెమినార్ హాలు నందు ది.27.04.2024 శనివారం మధ్యాహ్నం నిర్వహించిన ముగింపోత్సవ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవ అతిథిగా ఓఎస్‌డి & సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొ.డి.కోటేశ్వరరావు వేదికనలంకరించారు. ఎఫ్‌డిసి డైరెక్టర్ ప్రొ.పి.సుబ్బారావు ఎఫ్‌డిపికి ఛైర్మన్‌గా వ్యవహరించగా యుసిఇకె జియాలజీ ప్రొఫెసర్ డా.కె.పద్మకుమారి కన్వీనర్‌గాను, ఎస్ఐటి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ కె.శ్రీనివాస్ కో–ఆర్డినేటర్‌గా వ్యవహరించారు.

ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులు మెరుగైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే అధ్యాపకులు బోధనలో

వినూత్న పద్ధతులను అవలంభించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇటువంటి వర్క్‌షాప్‌ల ద్వారా అధ్యాపకులలో పోటీతత్వం పెంపొందుతుందన్నారు. ఆరు రోజుల పాటు జరిగిన ఈ వర్క్‌షాప్‌ను సద్వినియోగపర్చుకున్న అధ్యాపకులను ఆయన అభినందించారు. ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు మాట్లాడుతూ అధ్యాపకులకు పాఠ్యాంశాలను బట్టి బోధనా మెళకువలపై శిక్షణ ఇవ్వడం పట్ల విద్యార్థుల అభ్యసన మరింత సులభతరం అవుతుందన్నారు. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను సద్వినియోగపర్చుకున్న అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు. ఎఫ్‌డిసి డైరెక్టర్ ప్రొ.పి.సుబ్బారావు మాట్లాడుతూ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు హాజరైన 50మంది అధ్యాపకులకు సర్టిఫికెట్‌లను అందజేయడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకున్న అధ్యాపకుల ద్వారా విద్యార్థులకు మరింత మేలు కలుగుతుందన్నారు. కన్వీనర్ ప్రొ.కె.పద్మకుమారి మాట్లాడుతూ గూగుల్ ఎర్త్ ఇంజిన్ మరియు జియో స్పేషియల్ టెక్నాలజీ అంశాలపై రీసోర్స్‌పర్సన్‌లు అధ్యాపకులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విశదీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన అధికారులకు, అధ్యాపకులకు, రీసోర్స్‌పర్సన్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా అధ్యాపకులకు సర్టిఫికెట్‌లను ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకులు, రీసోర్స్‌పర్సన్‌లు, అనుబంధ కళాశాలల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, ఎంటెక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మండుటెండను సైతం లెక్కచేయకుండా జోరుగా ఎన్నికల ప్రచారం

– వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో ఆదరణ చెక్కు చెదరలేదు

– ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్

రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : రాజమండ్రి రూరల్ ప్రాంతంలో జోరుగా ఎన్నికల ప్రచారం జరిగింది. రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తో కలిసి రాజమండ్రి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మండు టెండను సైతం లెక్కచేయకుండా ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ భారీ ర్యాలీకి ప్రజలలో నుంచి అపూర్వ స్పందన లభించింది. మహిళలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారు. ర్యాలీలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి రాజమండ్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరు శ్రీనివాస్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో ఆదరణ చెక్కు చెదరలేదని రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయలేదని అన్నారు. రాబోయే ఎన్నికలలో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని, మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చెయ్యాలని ప్రజలకు పిలుపునిచ్చారు.డాక్టర్ అనసూయ పద్మలత తదితరులు పాల్గొన్నారు.

బాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

– ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న కూటమి

– మువ్వా శ్రీనివాస్

ఎటపాక, మేజర్ న్యూస్ : చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం రాయణపేట గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు ఏపూరి వేంకన్న ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు నేతృత్వంలో శనివారం ఇంటింటి ప్రచారాని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ ప్రచారంలో భాగంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయకుడు ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసారు. వైసీపీ అరాచకాలను, అన్యాయలను గురించి తెలియజేశారు. కూటమి అభ్యర్థుల అయిన బీజేపీ అభ్యర్థి కొత్తపల్లి గీతకు, టీడీపీ అభ్యర్థి మిరియాల శిరీష దేవికి ఓటు వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేసారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబుతోనే సాధ్యమని, రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి అందించిన ఘనత చంద్రబాబుదే అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పురుషోత్త పట్నం గ్రామ కమిటీ అధ్యక్షులు చేకూరి వెంకట రమేష్, బీజేపీ మండల అధ్యక్షులు మోదుగు పేరామయ్య, ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పి టీసి గోదేటి రవి కుమార్, టీడీపీ నాయకులు గోసుల వీరన్న, పేరం వెంకన్న, శివ,బుయ్యన పెద్దోడు, కురినాలా వెంకటేశ్వర్లు, సోయం రాజు తదితరులు పాల్గొన్నారు.

ఐస్‌క్రీమ్ తయారీదారులు, స్వీట్ స్టాల్స్, రెస్టారెంట్ల యాజమాన్యాలు పరిశుభ్రత పాటించాలి

– విజిలెన్స్ హెచ్చరికలు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : వివిధ అవకతవకలకు సంబంధించిన విశ్వసనీయ సమాచారం మేరకు తూర్పు గోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం రూరల్ మండలములోని ధవళేశ్వరం గ్రామములోని రెండు ఐస్ క్రీమ్ తయారీ యూనిట్ల ను విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజి, రెవెన్యూ మరియు పంచాయతీ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించటమైనది.

1.శ్రీ వేంకటేశ్వర ఫ్రొజెన్ ఫుడ్స్ ను తనిఖీ చేసిన విజిలెన్స్ బృందం ప్యాకింగ్ లైసెన్సు లేకపోవుట చేత, స్టాంప్ లేని 30 కిలోల తూకపు యంత్రాన్ని ఉపయోగించినందుకు మరియు కొన్ని ప్యాకింగ్ ఉత్పత్తులపై మెండిటరీ డిక్లరేషన్ లేకపోవుట చేత లీగల్ మెట్రాలజి అధికారులు మూడు కేసులు నమోదు చేసియున్నారు.2 ఫుడ్ సేఫ్టీ అధికారులు ఒక్క వెనీలా ఫ్రోజెన్ డెజర్ట్ మరియు చకోబార్ మీడియం ఫ్యాట్ ఫ్రొజెన్ డెజర్ట్ నమూనాలను విశ్లేషణ నిమిత్తం సేకరించియున్నారు.

2. సత్య సాయి ఫుడ్ ప్రోడక్ట్స్ ను తనిఖీ చేసిన విజిలెన్స్ బృందంలోని ఫుడ్ సేఫ్టీ అధికారులు క్రిమిడే స్ట్రాబెర్రీ ఫ్రొజెన్ డెజర్ట్ మరియు క్రిమిడే వెనీలా ఫ్రొజెన్ డెజర్ట్ నమూనాలను విశ్లేషణ నిమిత్తం సేకరించియున్నారు మరియు గడువు ముగిసిన 6 (ఆరు) ఆర్టిఫీషియల్ ఫ్లేవర్ ఎమల్షన్ బోటిల్స్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసియున్నారు.ఈ సందర్భముగా రీజనల్ విజిలెన్స్ డి.ఎస్ పి ముత్యాలునాయుడు మాట్లాడుతూ ఐస్ క్రీమ్ తయారీదారులు, స్వీట్ స్టాల్స్, రెస్టారెంట్ల యాజమాన్యాలు వాటి యొక్క పరిసరాలు మరియు కిచెన్లు పరిశుభ్రముగా వుంచాలని, ఫుడ్ సేఫ్టీ అధికారులు సూచనల మేరకు వినియోగదారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారపధార్థములు అందించాలని కోరియున్నారు, లేనిచో సంబందిత యాజమాన్యాల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలిపియున్నారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులు నాగ వెంకట రాజు, భార్గవ మహేష్, జగన్నాధ రెడ్డి, నవీన్ మరియు ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజి, రెవెన్యూ మరియు పంచాయతీ అధికారులు పాల్గొన్నారు .

మీడియా సమాచ కేంద్రం, ఎంసీఎంసీని సందర్శించిన ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్.భావన

కాకినాడ, మేజర్ న్యూస్ : సాధారణ ఎన్నికలు–2024 నిర్వహణలో భాగంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమాచార కేంద్రం, ఎంసీఎంసీ ని కాకినాడ జిల్లాకు నియమితులైన శిక్షణ కలెక్టర్ హెచ్.ఎస్.భావన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మీడియా సర్టిఫికేషన్, మీడియా మోనిటరింగ్ కమిటీ పనితీరు, వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఇస్తున్న ప్రచారం అనుమతులు రాజకీయ పార్టీ, అభ్యర్థు వారిగా ఎన్ని అనుమతులు మంజూరి చేశారు వాటి వివరాలను తదిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్నికలపై వివిధ దినపత్రికల్లో ప్రచురితమైన వార్తల వివరాలు ఆరా తీశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఇప్పటివరకు ప్రచురించిన ప్రకటనలు వాటి ఖర్చుల వివరాలు సంబంధిత రిటర్నింగ్, వ్యయ బృందాలకు పంపించిన వివరాలు తదితర అంశాలను ట్రైనీ కలెక్టర్ పరిశీలించారు. ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే అడ్వర్టైజ్మెంట్లే కాకుండా సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలో పై కూడా ట్రైనింగ్ కలెక్టర్ అడిగి తెలుసుకుని వాటిని పరిశీలించారు. సమాచార కేంద్రం, ఎంసీఎంసీలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది విధులను సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగార్జున.. ట్రైనీ కలెక్టర్ కు ఈ సందర్భంగా వివరించారు. అనంతరం ఇప్పటివరకు ఎంసీఎంసీ ద్వారా ప్రీ సర్టిఫికేషన్‌లో కొన్నిటిని ట్రైనింగ్ కలెక్టర్ తిలకించారు. ప్రీ సర్టిఫికేషన్ లో ఏమైనా అభ్యంతరకర దృశ్యాలు, పదాలు ఉన్నట్లయితే వాటి పై తీసుకుంటున్న చర్యలను ట్రైనీ కలెక్టర్ పరిశీలించారు. అభ్యంతరకర దృశ్యాలు, వాటిని తొలగించేందుకు ఎంసీఎంసీ బృందం తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మీడియా సమాచార కేంద్రంలో ఏర్పాటు చేసిన ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల సమాచారం.. సమాచార శాఖ అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో సమాచార శాఖ డీడీ డి.నాగార్జున, కూడా విసి, ఎంసిఎంసి మెంబర్ కృష్ణమూర్తి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ సి.బాబురావు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముంగండలో కూటమి అభ్యర్థి ఎన్నికల ప్రచారం

– ఎన్డీఏ కూటమితోనే అభివృద్ధి సాధ్యం : రెడ్డి సుబ్రహ్మణ్యం

– తెలుగుదేశం పార్టీలోకి పలువురి చేరిక

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : పి.గన్నవరం మండలంలోని ముంగండ గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 50 మంది ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కాపు, శెట్టిబలిజ సామాజిక వర్గాలకు చెందిన కార్యకర్తలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ మేరకు ముంగండ గ్రామంలోని గణపతి మందిరం వద్ద నిర్వహించిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి, ఎన్డీఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన రాంబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, వారికి తెలుగుదేశం పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రెడ్డి సుబ్రమణ్యం మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో అన్ని సామాజిక వర్గాల వారు ఎన్డీఏ కూటమికి మద్దతుగా నిలిచి కూటమిని గెలిపించాలని కోరారు. కూటమి గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సహ సమన్వయకర్త నామన రాంబాబు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ పాలనలో అస్తవ్యస్తంగా మారి అభివృద్ధికి దూరంగా ఉన్న రాష్ట్రాన్ని మరలా తిరిగి గాడిలో పెట్టి అభివృద్ధి బాటలో నడిపించేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఏకతాటిపైకి వచ్చి భారతీయ జనతా పార్టీ నాయకత్వంతో కలిసి ఎన్డీఏ కూటమిగా ఏర్పడ్డారని అన్నారు. ఎన్డీఏ కూటమికి ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎన్డీఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలను తాను నేరుగా తెలుసుకుంటున్నానని, తాను గెలిస్తే సమస్యలన్నిటికీ పరిష్కారం చూపుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంబటి భూలక్ష్మి, వైస్ ఎంపీపీ చెల్లుబోయిన గంగాభవాని, తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, నాయకులు సంసాని పెద్దిరాజు, పెచ్చెట్టి పెద్ద, బొండాడ నాగమణి, ముచ్చర్ల సాయి సత్యనారాయణ, ఆదిమూలం సూర్యనారాయణ, పులపర్తి చిన్న వెంకటలక్ష్మి, పులపర్తి రవిబాబు, మట్టపర్తి రామకృష్ణ, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి వాసంశెట్టి కుమార్, మండల అధ్యక్షులు సాధనాల శ్రీ వెంకట సత్యనారాయణ, దొమ్మేటి సాయి కృష్ణ, భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకూరి గోపాలకృష్ణ, చిన్నం బాల విజయరావు, నందెపు తాత పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో వైసీపీ గెలుపు మంత్రం..!

– పక్కా వ్యూహంతో ముందుకు సాగుతోన్న అధికార పార్టీ

– పొన్నాడకు కలిసొచ్చే అంశాలు ఇవేనా... – గంగపుత్రులకు ఇచ్చిన హామీ నెరవేర్చడంతో ధీమా..

అమలాపురం/ముమ్మిడివరం, మేజర్ న్యూస్ : అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో కీలక నియోజకవర్గం అయిన ముమ్మిడివరం నియోజకవర్గంలో అధికార పార్టీ మరోసారి గెలుపు బావుటా ఎగురవేస్తోందా.. సిట్టింగ్ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ గ్రాఫ్ ఒక్కసారిగా పెరుగుతుండడంతో ఇదే పరిస్థితి ఎన్నికల వరకు కొనసాగితే గెలుపు ఖాయమే అన్న అంచనాలు పెరుగుతున్నాయి.. ఇప్పటికే సతీష్ సామాజికవర్గం నుంచి పూర్తి మద్దతు కూడగట్టుకున్న వైసీపీ సాంప్రదాయ ఓటు బ్యాంకుగా ఉన్న ఎస్సీ సామాజికవర్గం అండ ఉండగా జగన్ ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాల లబ్ధి అందుకున్న కుటుంబాలు కూడా ఫ్యాన్‌కే మక్కువ చూపించే అవకాశాలు లేకపోలేదన్నది పరిశీలకుల అంచనా.. ఇదే జరిగితే ముమ్మిడివరం నియోజకవర్గంలో ఫ్యాన్ గాలి బలంగా వీయడం ఖాయమే అన్న అంచనాలు బాగా పెరిగిపోతున్నాయి..

కలిసివస్తున్న సంక్షేమ పథకాలు.. వైసీపీ అయిదేళ్ల కాలంలో నవరాత్నాల ద్వారా ప్రతీ కుటుంబానికి ఏదోక లబ్ధి చేకూరిన నేపథ్యంలో వారి మద్దతు కూడా వైసీపీకు ఉండే అవకాశాలు మెండుగానే ఉన్నట్లు తెలుస్తోంది.. కూటమి అభ్యర్థికి సానుకూలంగా ఉండే కాపు సామాజికవర్గంలోని ఓట్లులో ముఖ్యంగా మహిళా ఓటర్లు నుంచి సైలెంట్ ఓటింగ్‌గా మారి వైసీపీకు వేసే పరిస్థితి లేకపోలేదంటున్నారు. మరోపక్క బీసీల్లో కూడా సంక్షేమ పథకాలు లబ్ధి వైసీపీకు అనుకూలంగా ఉండే అవకాశం లేకపోలేదంటున్నారు..

సొంత సామాజికవర్గం అండ దండా..ముమ్మిడివరం నియోజకవర్గంలో అగ్నికుల క్షత్రియ సమాజివర్గం ఓట్లు అత్యంత కీలకం కాగా ఇదే సామాజికవర్గంకు చెందిన పొన్నాడ సతీష్‌కు సొంత సామాజికవర్గం ఈసారికూడా పూర్తిగా అండగా ఉందన్న వార్తలు వినిపిస్తున్నాయి.. యానాం మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు పొన్నాడకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆయనే బహిరంగంగా ప్రకటించినా అవేమీ నియోజకవర్గం ప్రభావం చూపడం లేదని వైసీపీ నేతలు తమ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు..

మైలేజ్ పెంచిన పరిహారం నిధుల విడుదల.. సముద్రంలో ఓఎన్జీసీ, ఇతర చమురు సంస్థల కార్యకలాపాల వల్ల నష్టపోతున్న మత్స్యకారులకు పరిహారం ఇప్పిస్తానని ముఖ్యమంత్రి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ నిలబెట్టుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే పరిహారం ఇవ్వడం, పైగా అవికూడా ముమ్మిడివరం నియోజకవర్గంలోనే భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి అందివ్వడం పొన్నాడకు బాగా కలిసొచ్చే అంశంగా మారింది. ముఖ్యమంత్రి జగన్ నేరుగా ముమ్మిడివరం నియోజకవర్గంలోనే బహిరంగ సభలకు హాజరుకావడం, మరోపక్క వరదల సమయంలో ముఖ్యమంత్రి వచ్చి ప్రజలకు మరిన్ని వరాలు కురిపించడం వైసీపీ మైలేజ్ పెరిగేందుకు బాగా కలిసొచ్చే అంశంగా మారింది.. ఏదిఏమైనా ముమ్మిడివరం నియోజకవర్గంలో పొన్నాడ సతీష్ గ్రాఫ్ పెరిగిందన్న చర్చ బాగా జరుగుతోంది.

కూటమి వస్తే గంజాయిపై ఉక్కుపాదం

– అవినీతిలో కాకినాడ ఎమ్మెల్యేలు కోట్లకు పడగ

– ద్వారంపూడి, కన్నబాబుపై ధ్వజమెత్తిన పవన్ కళ్యాణ్

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని ప్రజలు ఆదరించాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచార బాగంలో శనివారం సాయంత్రం కాకినాడ రూరల్ చేరుకున్నారు. ఇంద్రపాలెం ముసలమ్మ తల్లి గుడి వద్ద వారాహి విజయ భేరి బహిరంగ సభలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... కూటమి అధికారంలోకి వస్తే గంజాయిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. కాకినాడ సిటీ, రూరల్ ఎమ్మెల్యే లు ద్వారంపూడి, కన్నబాబుపై పవన్ కళ్యాణ్ విరుచుకుపడ్డారు. డొక్కు స్కూటర్ పై తిరిగే కన్నబాబు నేడు వేల కోట్లకు పడగలెత్తాడన్నారు. ప్రజారాజ్యం కాంగ్రెస్‌లో కలపడానికి ప్రధాన కారణం కన్నబాబేనని విమర్శించారు. కన్నబాబుకు రాజకీయ భిక్ష పెట్టింది చిరంజీవి కాదా అన్నారు. కాకినాడ రూరల్లో లేఅవుట్, నాన్ లేఅవుట్‌లకు సెపరేట్ రేట్లు పెట్టి కమీషన్లు ద్వారా కోట్లు సంపాదించారని పవన్ ఆరోపించారు. చంద్రబాబు జైల్లో వున్నప్పుడు టీడీపి తమ్ముళ్లు దిగాలుగా వున్నప్పుడు జనసేన అండగా వుందన్నారు. ఎస్సి, ఎస్టి, బీసీ, మైనార్టీలు అందరూ జనసేనకు సమానమే.. నేను కుల రాజకీయాలు చేయనన్నారు. వైఎస్ జగన్ ను గద్దె దించడానికి దశాబ్దం నుంచి పోరాటం చేస్తునన్నారు. తీర ప్రాంతంలో బోట్లలో గంజాయికి అలవాటు అయిపోయి బోట్లను తగలబెడుతున్నారన్నారు. రూరల్ మండలం సూర్యాపేటలో మత్యకారులు 700 ఇళ్లు ఖాళీ చేయించి ల్యాండ్ కు కబ్జా చేసి కొంత మందికే స్థలాలు ఇచ్చారని, కేవలం కమీషన్ కోసం కొంగోడు బ్రిడ్జి పనులు ఆపేసారని పవన్ అన్నార